"నీతో ఒక పని చేయించుకునే షరతు మీద నీ కూతుర్ని వదిలి పెడతాను అని బేరం పెట్టటానికి."

"కిడ్నాపింగ్‌కి ఎన్ని సంవత్సరాల శిక్షి తెల్సా?"

"నీ కూతురంటే నీకెంత ప్రేమో కూడా తెల్సు"

విహారి మొహంలో నవ్వు మాయమైంది --- "నేను ఇంకో అరగంటలో ఇక్కడినుంచి ఫోన్ చెయ్యకపోతే అక్కడ నీ కూతురు రేప్ చెయ్యబడుతుంది. నేను ఎంత ప్రాక్టికల్ మనిషినో చెప్పటంకోసం ఆవిడ్ని కేవలం లంగ, బ్రాలతో ఉంచి, నీ కోసం ఈ రుజువులు తెచ్చాను. నీలాంటి ఓ రాక్షసుడు ఇంత దారుణమైన రుజువులు చూస్తే తప్ప నమ్మడని నాకు తెలుసు. నేను నీకన్నా పెద్ద రాక్షుసుడ్ననీ, అన్నిటికీ తెగించానని చెప్పడం కోసమే ఇవి తెచ్చాను. ఇప్పుడు పిలువు పోలీసుల్ని కావలిస్తే-"

సూర్యారావు చాలాసేపు మాట్లాడలేదు. తర్వాత హీనమయిన కంఠంతో, "నీకేం కావాలి?" అనడిగాడు.

"అలా అన్నావ్ బావుంది. నాకు కావలసింది చాలాసింపుల్"

"ఏమిటది?"

"ఈ రోజు సంతకం పెట్టవలసిన కాగితాలు -- రేపు పెడతావు అంతే!"

"వ్వాట్?"

"జపాన్ నుంచి వస్తున్న షిప్ తాలూకు కొన్ని వివరాలు కావాలి అవి రేపటికి వాయిదా వేస్తావు. అదీ నాకు కావల్సింది."

"దానివల్ల నీకేం లాభం?"

"అది నీకు అనవసరం. నీ కూతుర్ని పువ్వుల్లో తిరిగి పొందాలంటే ఈ పని చెయ్యాలి."

"ఇంత చిన్న పనా?"

"జౌను. ఇంత చిన్న పనే!"

"తర్వాత ఇంకేం కండీషన్లు పెట్టవ్‌గా?"

"పెట్టను."

"నమ్మకం ఏమిటి?"

"నీకింకో ఛాయిస్ లేదు. ఇటువంటి విషయాల్లో నమ్మకం తప్ప మరేం వుంటుంది?"

సూర్యారావు తటపటాయించి "సరే అయితే" అన్నాడు.

"రేపు ఈపాటికి నీ కూతురు ఫోన్ చేస్తుంది. క్షేమంగా ..... మీ ఇంటినుంచి."

విహారి వెళ్ళిపోయాడు.

సూర్యారావు అలాగే నిలబడిపోయాడు రేపటివరకూ ఈ సంతకాలు వాయిదా వేయడం అంత కష్టంకాదు. విహారి ఈ కోరిక ఎందుకు కోరాడో అర్థంకాలేదు.

అవుతుందని అతడికి తెలీదు.

# 18

అనంతానంతస్వామి ఎక్కువగా నవ్వాడు. అతడి నుదుటిమీద గీతలే అతడి మనోకాఠిన్యాన్ని సూచిస్తూ ఉంటాయి.

అతడికి నవ్వు తెప్పించిన వార్తా చాలా చిన్నది. జమ్మూలో కొంతమంది జనం దూరదర్శన్ 'రామాయణ్' వస్తూన్న సమయానికి కరెంటు పోవడంతో ఉద్రిక్తులై కరెంటు ఆఫీసుని తగుల బెట్టేసిన వైనం గురించిన వార్త అది.

"రామ్‌లాల్! ఈ వార్త చూశావా?" అన్నాడు స్వామీ.

రామ్‌లాల్ పేపరు తీసుకుని చదివాడు. అతడికీ ఆశ్చర్యం వేసింది. అయితే ఆ ఆశ్చర్యం పేపర్లో వార్త చదవటం వల్ల వచ్చింది కాదు. స్వామి ఆనందంగా ఉండడాన్ని ..... అనుచరులతో అంత చనువుగా మాట్లాడడాన్ని మొదటిసారి చూడడం వల్ల వచ్చింది.

"ఏమున్నది స్వామీ ఇందులో?" అన్నాడు.

"ఏమున్నదా? ..... ఏమీలేదు? ..... మొన్న నువ్వెందుకు ఆ కరెంటు కాల్ ఆఫీసుని బాంబు పెట్టి పేల్చేసేటంతగా ఆవేశపడ్డావు?"

స్వామి ప్రశ్నకి రామ్‌లాల్ సిగ్గుపడ్డాడు. అతడు ప్రాణాలు తీసే కిరాతకుడే. కానీ అతనిలో చిన్న బలహీనత వుంది. తన ఇద్దరు కొడుకులు అంటే ప్రాణం. ఆ రోజు స్వామి పిల్లల్ని కిడ్నాప్‌చేసి చంపమన్నప్పుడు అతడు తటపటాయించింది అందుకే. తోటి అనుచరులు కూడా ఆ విషయమై అతడు మంచి మూడ్‌లో వున్నప్పుడు జోక్ చేస్తూవుంటారు. "అదేమిటి? ప్రొఫెషనల్స్‌కి కుటుంబాలుండకూడదా?" అని అతడు కోక్‌చేస్తూ వుంటాడు. ఆ రోజు అతడు కరెంట్ కాల్ ఆఫీసుని కాల్చేసే ప్రయత్నం చేసింది కూడా అందుకే. అతడి యిద్దరి పిల్లల్లో ఒకడు ఏడో క్లాసు, రెండోవాడు ఆరో క్లాసు చదువుతున్నాడు. వన్‌డే ఇంటర్నేషనల్ క్రికెట్‌మ్యాచ్ జరుగుతున్నప్పుడు కరెంట్ పోయింది. పిల్లలు ఏడవటం మొదలు పెట్టారు. రామ్‌లాల్ కరెంట్ కాల్ ఆఫీసుకి ఫోన్ చేసాడు.

"వచ్చినప్పుడు వస్తుంది. ఓపిక పట్టాలి" అన్నారెవరో అట్నుంచి.

" ---- 'ఎప్పుడొస్తుంది' అని తెలుసుకోవడానికే ఫోన్ చేసింది" అన్నాడు అసహనంగా.

"వచ్చే సంవత్సరం" అని ఫోన్ పెట్టేశాడు అవతలి వ్యక్తి. పెట్టేసేముందు అవతల్నించి నవ్వులు కూడా వినిపించాయి. రామ్‌లాల్ కార్లో రెండు బాంబులు వేసుకుని బయల్దేరాడు. అయిదు నిమిషాల తరువాత ఆ ఆఫీసు పునాధుల్తో సహా పేలిపోయింది.

ఆ విషయాన్నే రామ్‌లాల్‌కి ఇప్పుడు గుర్తుచేసాడు స్వామి.

"తర్కానికి అందని అతి విచిత్రమైనది మనిషి ప్రవర్తన రామ్‌లాల్! క్రికెట్ చూడటానికి

సహా యిక్కడ ఒక పేపర్ న్యూస్ ..... ఇదే ..... ఇదే ఆవేశం మన పనిని సానుకూల పర్చబోతూంది. ఉప్పెనలా పొంగే జన ప్రవాహం ముందు ఏ ప్రభుత్వమూ ఆగలేదు. రేపు విజయ దశమికి నేను నియంతనయ్యే ముహూర్తాన్ని ఏ శక్తీ ఆపలేదు" అంటూ బిగ్గరగా నవ్వేడు.

అదే సమయానికి పక్కనున్న ఫోన్ మ్రోగింది.

"నేనూ - మాహేష్‌భట్‌ని."

"ఏం భట్?"

భట్ మంత్రిత్వశాఖలో సెక్రటరీ. స్వామికి కావలసినవాడు.

"జపాన్‌నుంచి రావలసిన షిప్ విషయమై సూర్యారావు ఒప్పందం మీద సంతకం పెట్టలేదు."

"ఏమిటీ?"

"ఏవో సాంకేతిక కారణాలంటూ రేపటికి వాయిదా వేసాడు"

స్వామి భృకుటి ముడిపడింది. "--- రేపు ఆ జపాన్ మినిష్టరు బెంగుళూరు వెళుతున్నాడు కదా!

"అవును. అక్కడి ఉత్సవాలలో పాల్గొని ఎల్లుండి వస్తాడు. అంటే అవతల ఎల్లుండి కానీ సంతకాలు అవవు."

స్వామి ఫోన్ పెట్టేసాడు.

"ఏమిటంత సాం ..... కే ..... తి ..... క కారణాలు?

సరిగ్గా విజయదశమికి ముందురోజు ఆ ఓడ- భారతదేశం వచ్చేట్టు ఏర్పాట్లు చేయబడ్డాయి. ఈ మూడు రోజుల అలస్యం వల్ల గోల్డెన్ దీవి దగ్గర ఆయుధాల మార్పిడి ఒక్క రోజులో (ముందు నాలుగు అనుకున్నది) పూర్తిచేయాలి. అసాధ్యం కాదు కానీ, చాలా హడావుడి. స్వామి అసహనంగా కదిలాడు. ఏదో అపశృతి.

అంతలో పరమేశ్వరం అక్కడికి వచ్చాడు. స్వామి జరిగినదంతా చెప్పాడు " ..... ఎందుకు సూర్యారావు యిలా చేశాడో అర్థం కావటం లేదు."

"మూడు రోజులు ఆలస్యమా? సరిగ్గా మూడు రోజులా?" పరమేశ్వరం అన్నాడు. అతడి కంఠంలో అనూహ్యమయిన ఆందోళన గోచరించింది.

"ఎందుకు అలా అడుగుతున్నావు పరమేశ్వరం? ఇక్కడ సంతకం అయిన మరుక్షణం అక్కడ ఓడ బయల్దేరే ఏర్పాట్లు చేశాము కదా!"

"కానీ, ఆ రోజు బుద్ధుడి తాలూకు పండగ. మనకన్నా జపనీయులు ఎక్కువ సెంటిమెంటలిస్టులు. ఆ రోజు ఎటువంటి పనీ చేయరు."

"కానీ అక్కడి మాఫియా మనకి సాయం ..... " అతడి మాటలు పూర్తికాలేదు.

"మాఫియాకన్నా మతం గొప్పది స్వామీ"

పరమేశ్వరం మాటలు బాణాల్లా తగిలాయి. తన ఆయుధం వెనుదిరిగి వచ్చిన తనవే

డిస్టర్బ్ చేసినట్టు అనిపించింది. అపశకునం అయిదు రంగులలో కనిపించింది. విసుగ్గా ఫోన్ లాక్కున్నాడు.

తనే స్వయంగా సూర్యారావుకి ఫోన్ చేశాడు. అటునుంచి సూర్యారావు లైన్‌లోకి రాగానే "ఏమిటి? ఏమైంది?" అని అరిచాడు కోపంగా.

సూర్యారావు జవాబు చెప్పడానికి  కాస్త తటపటాయించాడు. కూతురి కిడ్నాప్ విషయం ఫోన్‌లో చెప్పడం అనవసరం అనిపించింది. "కొంచెం ఇబ్బంది వచ్చింది స్వామీ! అందువల్ల ఆలస్యమయింది" అన్నాడు.

"ఏమిటా ఇబ్బంది?" అట్నుంచి కటువుగా వినబడింది.

సూర్యారావుక్కూడా కాస్త కోపం వచ్చింది. ఇంతకు ముందు మనిషి కాదు అతడు మంత్రి!! అదీకాక - ఈ స్వామి అనవసరమగా తన కూతురిరో -

తను చిన్నపిల్లల ద్వారా ..... తన మీద తనే హత్యా ప్రయత్నం చేసుకోవడం ద్వారా, మినిష్టర్ అయ్యాడన్న విషయం చెప్పాడు. ఆ కోపం కూడా వుంది.

దానితో, "ప్రభుత్వం అన్నాక చాలా ఇబ్బందులుంటాయి స్వామీ, అవన్నీ ఎలా చెప్పను?" అన్నాడు. ఈ లోపులో స్వామి దగ్గర్నుంచి పరమేశ్వరం ఫోన్ తీసుకున్నాడు.

"నువ్వు చేసిన ఈ పనివల్ల విజయదశిమి నాటికి షిప్ భారతదేశం చేరుకోదు. మన ప్రోగ్రాం నాలుగు రోజులు ఆలస్యమవుతుంది.

"నేను చేసింది ఒకరోజు ఆలస్యమే."

"అవన్నీ చెప్పడానికి టైములేదు. అసలేం జరిగిందో చెప్పు."

"నా కూతుర్ని నీ కొడుకు కిడ్నాప్ చేశాడు."

"వాట్?"

"అవును. ఒకరోజు టైము అడిగాడు. అంతే"

"నువ్వేమో ఫూలిష్‌గా బుట్టలో పడిపోయావు."

"కూతూరిమీద ప్రేమ వుండడం ఫూలిష్‌నెస్‌కాదు."

"విహారి నీ కూతుర్ని ఏమీ చేసి వుండేవాడు కాదు."

"నువ్వెలా గ్యారంటీ ఇవ్వగలవు?"

"మాకు ఈ విషయంతా చెప్పవల్సింది."

"టైములేదు. చీరే తీసుకొచ్చి చూపించాడు. నిర్ణయం అలస్యం అయితే జాకెట్ కూడా వస్తుందన్నాడు."

"పనికన్నా ఈ అనుబంధాలు ముఖ్యంకాదు. అందులోనూ - ఏం జరగదని తెలిసికూడా."

"అప్పటికే ఎర్రబడిన సూర్యారావు మొహం ఈ సమాధానంతో మరింత కందిపోయింది.

"కొడుకునే చంపడానికి ప్లాన్ చేసినవాడివి ... మీకు అనుబంధాల సంగతేం తెలుసుందిలే"

అని, పరమేశ్వరం ఇట్నుంచి ఏదో అనబోయే లోపులో ఫోన్ పెట్టేశాడు.

పరమేశ్వరం మొహంలో మారుతున్న భావాలు గమనించి స్వామి అడిగాడు. "ఏం జరిగింది?"

"ఏమిలేదు. సూర్యారావు కూతుర్ని విహారి కిడ్నాప్ చేశాడట. సంతక పెట్టడం ఒక్కరోజు అలస్యం చేస్తే చాలు కూతుర్ని వదిలేస్తానన్నాడట"

"అదేం కండీషన్?"

"అదే నాకూ అర్థం కావడంలేదు."

"పరమేశ్వరం! నువ్వు తెలివైనవాడివి. నీ అంత తెలివైన వాడు ఇంకొకడు లేడు అని నా ఉద్దేశ్యం. నీ కొడుకు నీ కన్నా తెలివైన వాడిలా కనపడుతున్నాడు. అతడు ఏదో ఎత్తువేసి వుంటాడు. దాన్ని కనుక్కోలేవా?"

"బహుశా సూర్యారావుకి, మనకీ మధ్య విభేదాలు సృష్టించడానికి ఈ ప్లాన్ వేసి వుంటాడు."

"ఒక్కరోజు ఆలస్యం అవడంవల్ల విభేదాలు వస్తాయని ఎలా అనుకుంటాడు? అడిగాడు స్వామి.

"మీరు అనుచరుల నుంచి స్పష్టమైన క్రమశిక్షణ ఆశిస్తారని అతడికి తెలిసి వుంటుంది. మినిష్టర్ కూతుర్ని కిడ్నాప్ చేయడమంటే మాటలు కాదు. అంత రిస్క్ తీసుకున్నాడు. కేవలం "ఒక్కరోజు" అంటే మినిష్టర్ కూడా పోలీసులకి ఫోన్ చేయడు. అందువల్లే "ఒక్క రోజు" కండీషన్ పెట్టి ఉంటాడు. కానీ, ఒక్కరోజు అనుకున్నది నాలుగురోజులు అవడంవల్ల విజయదశిమి దాటిపోయి మీకు బాగా కోపం వస్తుందనీ, సూర్యారావు మీద యాక్షన్ తీసుకుంటారనీ అనుకుని వుంటాడు. ఆ విధంగా స్పర్ధ వస్తుందని భావించి వుంటాడు- పరమేశ్వరం సాలోచనగా అన్నాడు.

స్వామి, పరమేశ్వరం దగ్గరికి వచ్చి భుజం తట్టి "గుడ్ అదే జరిగి వుంటుంది. కానీ, మనం అంత తేలిగ్గా బుట్టలో పడతామని అనుకుంటే నీ కొడుకు చాలా పొరపాటు పడ్డాడు" అంటూ నవ్వేడు.

పరమేశ్వరం కూడా నవ్వి అక్కడి నుంచి వెళ్ళాడు.

నిజానికి జరిగింది అదికాదు. పొరపాటు పడింది వాళ్ళిద్దరే.

* * * *

"హల్లో "

"సూర్యారావు స్పీకింగ్"

"నేను విహారిని మాట్లాడుతున్నాను."

"నువ్వు చెప్పినట్టే ఆ సంతకాలు పెట్టడం ఒక రోజుపాటు ఆపుచేశాను. ఇంకా నా కూతుర్ని వదలట్లేదేమిటి?"